COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ
తేది : 04.12.2015

# జన్మభూమి కమిటీలను రద్దు చేయాలి : సిపియం డిమాండ్

డిసెంబర్ 3న జరిగిన సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశం గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, తుఫాను కారణంగా తమిళనాడుతోపాటు రాష్ట్రంలో మరణించినవారికి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపింది. భారీ వర్షాలతో ఉభయ రాష్ట్రాల్లో ప్రజల జీవనం అతలాకుతలం అయ్యింది.

పాలకపార్టీ అనుయాయులతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీలు స్థానిక సంస్థలకు, ప్రభుత్వ పాలనకు సమాంతర వ్యవస్థలా తయారైనాయి. అర్హులైన పేదలకు సంక్షేమ చర్యలు అందకుండా ఈ రాజ్యాంగేతర సంస్థలు ఆటంకంగా ఉన్నాయి. జన్మభూమి కమిటీలను రద్దుచేయాలని, ఎన్నికైన స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని సిపియం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

పప్పులు, వంటనూనె ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెరిగి రాష్ట్రంలో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధరలను అదుపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టడంలేదు. కరువు బారిన పడిన అనేక మండలాలను ఇంకా ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించలేదు. ఇప్పటికి ప్రకటించినచోట కూడా సహాయ చర్యలు చేపట్టలేదు. ఉపాధి పనులను కల్పించడం, పశుగ్రాసం, త్రాగునీరు సరఫరా చేయడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విలీనమండలాల ప్రజానీకం వైద్యం, విద్య ఇతర సేవలందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా సేవలందించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 ఆర్&ఆర్ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించి నాలుగు మాసాలవుతున్నా ఇప్పటికీ జి.వో. విడుదల చేయకపోవడంపట్ల వారిలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఆషా వర్కర్లు ఇతర చిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవాలని సమావేశం కోరింది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి